**పాఠము-8**

# ఊదుట మరియు తాయత్తులు ధరించుట నిషిద్ధం

బుఖారీ, ముస్లింలలో హజరత్ అబూ బషీర్ అన్సారీ రజి అల్లాహు అన్హు ఈ ఉల్లేఖనమును పొందుపరిచెను: "నేను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం వెంట ప్రయాణించుచుంటిని. ప్రవక్త, ఒక చాటింపు వేయువానిని పంపి ఈ విధముగా చాటింపువేయించెను. "ఏ ఒంటె మెడలోనూ (దిష్టి నివారించుటకు) కట్టబడిన ఏ వస్తువూ ఉండకూడదు. ఉన్న వాటిని తీసివేయ వలెను'' అని.

అబ్దుల్లా బిన్ మస్ఊద్ రజి అల్లాహు అన్హు ఈ విధముగా ఉల్లేఖించెను. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఈ విధముగా ప్రబోధించెను: "మంత్రాలు, తాయత్తులు, తౌల అన్నీ అల్లాహ్‌కు భాగస్వామ్యాన్ని కల్పించినట్లే (అని అర్థం)''. (ముస్నదె అహ్మద్, అబూదావూద్)

**అత్తమాయిమ్(తాయత్తులు):**

ఇతర వస్తువుల దిష్టి తగలకుండా ధరించే తాయత్తులు.

**అర్రుఖా (మంత్ర పఠనం లేదా ఊదుట):**

షిర్క్‌కు తావులేని స్తోత్రములు తప్ప వేరేవి పఠించకూడదు.

**తౌల:** భార్యాభర్తల మధ్య ప్రేమానురాగాలు పెరుగుటకు ధరించునటు వంటివి.

హజరత్ అబ్దుల్లా బిన్ హకీం రజి అల్లాహు అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు:

"ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఈ విధముగా ప్రబోధించెను. "ఏ వ్యక్తి అయినా ఏదైనా ధరించిన యెడల అతనిని దాని వశము చేసి వేయబడును.'' (ముస్నద్ అహ్మద్ వ సునన్ తిర్మిజీ). ఇమాం అహ్మద్ హజరత్ రువైఫీ రజి అల్లాహు అన్హు ద్వారా ఈ విధముగా ఉల్లేఖించెను: "ప్రవక్త ముహమ్మద్, ఎవరైతే తాయత్తులు ధరించుదురో, శుద్ధి కొరకు ఎండిన పేడ

లేక ఎముక ఉపయోగించెదరో వారితో ప్రవక్తకు, ఇస్లాంకు సంబంధము లేదు.'' ''ఎవరైతే ఒకరి మెడ నుంచి అయినా తాయత్తు తీసివేసిన యెడల అతనికి ఒక బానిసను విముక్తి కలిగించినంత పుణ్యము లభించును. (వకీ రహ్మతుల్లా అలైహ్ దీనిని పొందుపరచెను)- వకీ రహమతుల్లా అలై, ఇబ్రాహీం నఖయీ రహమతుల్లా అలై ద్వారా ఈ విధముగా ఉల్లేఖించెను: ''ఇబ్నె మస్ఊద్ రజి అల్లాహు అన్హు తాయత్తులన్నింటినీ వారించెను. వాటిలో ఖుర్ఆన్ ఆయత్‌లు లిఖించి ఉన్నా, వేరేవి ఉన్నాసరే.''

## దీనిలో 8 అర్థ తాత్పర్యములు కలవు

1. అత్తమాయిమ్, అర్రుఖా అర్థము తెలుపబడెను.
2. ''అత్తౌలా'' అర్థము తెలుపబడెను.
3. అర్రుఖా, అత్తమాయిమ్, అత్తావిల అన్నియూ అల్లాహ్‌కు భాగస్వాములను కల్పించుటయే.
4. దిష్టి మరియు విషపురుగు కాటు వైద్యమునకు అల్లాహ్‌కు భాగస్వాములు కల్పించనటువంటి స్తోత్రముల పఠనము వారించబడలేదు.
5. ఖుర్ఆన్ ఆయత్‌లు లిఖించబడిన తాయత్తులు ధరించుట నిషిద్ధమా? కాదా అనే విషయంలో పండితుల మధ్య అభిప్రాయ భేదము కలదు. అందుచే ధరించకపోవుటయే ఎంతో ఉత్తమము.
6. దిష్టి విముక్తి కొరకు జంతువుల మెడలో ఏవైనా వస్తువులు వ్రేలాడదీయుట అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించినట్లే.
7. జంతువుల మెడలో ఏమైనా వ్రేలాడ దీయుట గట్టిగా వారించ బడినది.
8. ఎవరి మెడలోనైనా వ్రేలాడుతున్న తాయత్తును తీసివేయుట ద్వారా కలుగు పుణ్యము తెలుపబడెను.
9. ఇబ్రాహీం నఖయీ రహమతుల్లా అలై, అబూ బిన్ మస్ఊద్ రజి అల్లాహు అన్హుగారి శిష్యులు. ఆయన తాయత్తులను ధరించుట నిషేధించబడినట్లు స్పష్టపరిచెను అని తెలిపెను.